క్లుప్తంగా

మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : ఏఎమ్మార్పీ మోటారు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని నల్లగొండ ఏఎమ్మార్పీ సీఈ అజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పుట్టంగండి వద్ద జరుగుతున్న ఏఎమ్మార్పీ మొదటి యూనిట్ మోటారు మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి అవసరాల దృష్ట్యా మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని అన్నారు.ఆయన వెంట ఏఎమ్మార్పీ డీఈ నాగయ్య,ఏఈ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దమునిగల్ వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న రవీందర్‌నాయక్

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ రవీందర్‌నాయక్ కాకతీయ యూనివర్సిటీ నుంచి శుక్రవారం డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. పొలిటికల్ సైన్స్ విభాగంలో 'ఇండో–యూఎస్ రిలేషన్స్ ఫ్రం డైవర్జన్స్ టూ స్ట్రాటజిక్ అలియన్స్' అంశంపై డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. రవీందర్ డాక్టరేట్ అందుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సీలింగ్ భూములను పరిశీలించిన తహసీల్దార్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సర్వే నంబర్ 60, 61లోని సీలింగ్ భూమి(మల్లెతోట)ను శుక్రవారం మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు పరిశీలించారు. అనంతరం స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీలింగ్ భూముల ఆక్రమణపై కొంత మంది స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మల్లెతోటలోని సర్వే నంబర్ 60, 61లో సీలింగ్ భూమి, చిన్నచెరువు సర్వే నంబర్ 519, పెద్ద చెరువు శిఖం సర్వే నంబర్118లో కబ్జాలతో పాటు ఆక్రమణలపై కూడా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇందిరమ్మ కాలనీలో పలు సర్వే నంబర్లలోని భూములను కూడా తహసీల్దార్ పూర్తి స్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్‌ఐలు భాణావత్ సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ : పట్టణంలోని గాంధీనగర్ 35వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడపూరి శ్రీనివాస్, మంద శ్రీను, దైద శివమణి, నాగరాజు, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అడవిదేవులపల్లి : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని చాంప్లాతండా గ్రామాన్ని సందర్శించడంతో పాటు గోన్యతండాలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని, పీహెచ్‌సీ సబ్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని కూడా సందర్శించారు. అయన వెంట ఎంపీఓ ఎండీ మోహసిన్‌బిన్ అహ్మద్, ఉమా మహేశ్వర్, రవికుమార్, ఖశ్రీనివాస్‌లతో పాటు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వాసవిక్లబ్ చేయూత



వరద బాధితులకు చీరలు అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వరద బాధితులకు మిర్యాలగూడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూతనందించారు. శుక్రవారం విజయవాడకు వెళ్లి అక్కడ 400మందికి నిత్యావసర వస్తువులు, చీరలు, డ్రెస్సులు, నాలుగు ప్రాంతాల్లో అందజేశారు. అంతకంటే ముందు మిర్యాలగూడ పట్టణంలోని నిరాశ్రయులకు కూడా చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లీగల్ చైర్మన్ వేముల హజరతయ్య, ఐఈసీ ఆఫీసర్ ఎంబిఎస్ రామచంద్రారావు, విజయవాడ వాసవి క్లబ్ గవర్నర్ గణేష్, సతీష్, రీజినల్ చైర్ పర్సన్ సామా శ్రీనివాస్, కంపుల్స్‌క్లబ్ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పోషక లోపం అధిగమిస్తేనే ఆరోగ్యం



మిర్యాలగూడ టౌన్: సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ, ఐసీడీఎస్ అధికారులు



చందంపేట : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ

మిర్యాలగూడ టౌన్ : పోషక లోపాన్ని అధిగమిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాసవి భవనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషణ మాసంలో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజల్వనను మున్సిపల్ చైర్మన్ భార్గవ్ చేశారు. అనంతరం 15 మంది గర్భిణులకు, సీమంతాలు చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ రేఖ మమత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సత్యవేణిశ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సీహెచ్ పద్మ, లీలాకుమారీ, సుశీల, నజీమాబేగం, ఎస్. రాధిక, వాణీ, హేమాదేవి, బ్లాక్ కో ఆర్డినేటర్ కవితలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలి

త్రిపురారం : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకారం అందించేలా కృషి చేస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ ఉదయశ్రీ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు, చిన్నారులకు పోషకాహారం, పరిశుభ్రత, వయసుకు తగిన బరువు, ఏత్తు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ సైదా బేగం, ఏపీఎం లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్ రమేష్, ర చజని, ఏఎన్‌ఎంలు ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

ధామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో త్రిపురారం అంగన్‌వాడీ సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, అగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, వెంకటమ్మ, విజయ లక్ష్మీ, సీహెచ్‌ఓ వెంకయ్య, పుట్ట గోపాల్ రెడ్డి, విజయ లక్ష్మీ, అంగన్ వాడీ టీచర్లు శైలజ, మంగమ్మ, ఏలేశ్వరి, సరిత, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలని దేవరకొండ ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విదాల్యంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు పోషకాహారం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మి, వైద్యాధికారి చందులాల్, ఎస్‌ఓ కవిత, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.



త్రిపురారం : నిడమనూరులో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

బాల్యవివాహాలు చేస్తే శిక్షార్హులు

వేములపల్లి : 18 ఏళ్లు దాటని బాలికలకు వివాహం చేస్తే శిక్షార్హులని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. శుక్రవారం మండలంలోని రావులపెంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నిర్మల, అంగన్‌వాడి టీచర్లు వెంకటరమణ, శారద, విజయ, ఆశాలు పద్మ, సైదమ్మ, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి సహకరించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలుకు వ్యాపారులు సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని కూరగాయల దుకాణాలతో పాటు పలు వ్యాపార దుకాణాలను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మాంసం వేస్టేజీని బహిరంగ ప్రదేశాల్లో పారబోయొద్దని సూచించారు. బస్టాండ్ ఆవరణలో లైట్స్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్‌కు సూచించారు. అనంతరం డాక్టర్స్ కాలనీలోని ఆస్పత్రి, మెడికల్ షాపుల యాజమాన్యంతో మాట్లాడుతూ రోడ్లపై పార్కింగ్ చేయడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావడం కష్టంగా మారిందని అందరూ కలిసి చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సీపీఎం జాతీయ కార్యదర్శి ఏచూరికి నివాళి



దేవరకొండ : ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల దామరచర్ల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి వినోద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఖాజా మోహిద్దిన్, సైదులు, దుర్గయ్య, పిచ్చయ్య, హనుమంతు, పాల్గొన్నారు.

దేవరకొండ : స్థానిక సీపీఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాపసభను నిర్వహించారు. మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సంతాపసభలో సీపీఎం జిల్లా సభ్యులు వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు. లింగయ్య, యాదగిరి నల్ల శీను, షేక్ ఇక్బాల్వాలి సైదులు పాల్గొన్నారు.

త్రిపురారం : అఖిల భారత సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి నిడమనూరు మండల సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కోటేష్, చిన్న, గురువయ్య, చంద్ర శేఖర్, శివ, శేఖర్, మారయ్య, యేసు, పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిచెందడంతో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు ,గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణయ్య, పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు, రాజు, గోవర్ధన్‌రెడ్డి, ధనుంజయ నాయుడు, వెంకన్న, నాగరాజు, సోములు, క్రాంతి, నిసార్, బాబు, గౌస్, అన్వర్ ఉన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

చింతపల్లి: గ్రామాల్లో ప్రతి కార్యకర్త సాయిధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఎం. సత్యం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఉజ్జిని యుగంధర్ రావు, పార్టీ కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి అంజల్ రావు,కార్యవర్గ సభ్యులు వి బుచ్చయ్య ఎం శేఖర్ చారి, కే,, వెంకటయ్య, కే.వీరయ్య, కౌన్సిల్ సభ్యులు వి,నరసింహ ఎం,నరసింహ, వై శ్రీశైలం,జితేందర్, యాదయ్య, చారి,వి. పెద్దయ్య,ఎల్లయ్య ,ఎం.వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

డిండి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో అమరుల స్థూపాల వద్ద పూలామాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, జిల్లా సమితి సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మైనొద్దిన్, మండల కార్యదర్శి కనకచారి, విజయేందర్‌రెడ్డి, శైలేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సింహ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



డిండి : వారోత్సవాల్లో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలోని యాద్గార్ పల్లిలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరకొండ రాములు స్తూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యాక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, లింగానాయక్, రామలింగం, వెంకన్న, ఉదయ్, రాములు, మట్టయ్య, కోటయ్య, అంజమ్మ, ప్రమీల, మల్లమ్మ, సందీప్, దినేష్, కోటేష్, లింగమ్మ తదితరులున్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ దేవ్‌సింగ్

వేములపల్లి (మాడుగులపల్లి) : ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరలకే కంటే అధికంగా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. శుక్రవారం మాడుగులపల్లి మండలంలోని ఆయా ఫర్టిలైజర్ దుకాణాదారులతో మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట నమోదు తీసుకుంటామని హెచ్చరించారు. కేవలం ఎరువులను ఈ పాస్ ద్వారానే విక్రయించాలని సూచించారు. మండలంలో రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు అధైర్య పడవద్దన్నారు. అదేవిధంగా పంట రుణమాఫీ కాని అర్హులైన రైతులు అధైర్యపడవద్దని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ దుకాణాదారులు, ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చన

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని సాయిప్రతాప్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో 1వ వార్డు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ సలహోదారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, నాయకులు సైదులు, గోవిందు, మహేష్, సాయికుమార్, రవి, కోటయ్య, శ్రీనివాస్, నరేష్, అనిల్‌కుమార్, మధు, ప్రశాంత్, సైదులు, నరేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సాయినగర్‌లో శుక్రవారం గణేశ్ ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరుడికి కుంకుమార్చన, పాదసేవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గంధం లీలారాణి, సోమ ధనలక్ష్మి, శ్రీపతి స్వప్న, చిన్ని సునీత, కల్యాణి, ప్రమీల, గుంటూరు పద్మ, భాగ్యమ్మ, లత తదితరులున్నారు.

త్రిపురారం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిడమనూరులో రాజన్నగూడెంలో గణేశ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదుల్ల పద్మ, ముంగి జ్యోతి, శివ మారయ్య, దయాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హాలియా : సాయిప్రతాప్ నగర్ కాలనీలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

పెద్దవూర : మండలంలోని చలకుర్తి గ్రామంలో యువశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన చింతకుంట్ల తిరుమల్‌రెడ్డి రూ.60వేలకు దక్కించుకున్నాడు. కలశాన్ని రూ.51వేలకు గగ్గినపల్లి సత్యనారాయణరెడ్డి, పంచను వెంకట్‌రెడ్డి రూ.16వేలకు, శాలువాను తుమ్మలపల్లి పెద్దిరెడ్డి రూ.14వేలకు, మణిమాలను మూల మాధవరెడ్డి రూ.12వేలకు, హుండీని సల్ల వెంకట్‌రెడ్డి రూ.11వేలకు దక్కించుకున్నారు. అనంతరం డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ, బాణసంచా కాల్చుతూ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఏఎస్పీ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగుండ్ల తండాలో ని గణనాథుడి వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గణనాథుడి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, ఎస్ఐ శ్రీను నాయక్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర: చలకుర్తిలో గణేష్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



తిరుమలగిరి(సాగర్) : రంగుండ్లలో అన్నదానం ప్రారంభిస్తున్న ఏఎస్పీ రాములు నాయక్

డిండి : వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ.రాజు ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఎస్ఐ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోయ రజినీకాంత్, ఏటి.కృష్ణ, రవి శంకర్, కిట్టు, రాఘవేంద్ర, ప్రశాంత్, సాయి, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి చూపు నిర్ధారణ పరీక్షలు



కంటి చూపు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న డాక్టర్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్‌బీఎస్‌కె, ఎన్‌పీసీబీల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి నిర్ధారణ పరీక్షలు డాక్టర్ నితీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నితిన్, పాఠశాల హెచ్‌ఎం డీ, ధర్మా నాయక్, మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే కంటి చూపులను కోల్పోతున్నారని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అష్టమిక్, ఎం. వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎం విజయ, పాఠశాల ఉపాధ్యాయులు కె. ఉపేందర్, ముంతాజ్‌బేగం, కొర్ర కృష్ణకాంత్ నాయక్, తావుర్యనాయక్, సంతోష్‌కుమార్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకటరమణరెడ్డి, బేబి రాణి, డి. వినోద్, కాంతయ్య, కరుణాకర్, పద్మవతి, సీమా, సుప్రజ, సుల్తానా, రేణుక, ధనమ్మ, విజయలక్ష్మి, పేరయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఆర్డీఓ, డీఎస్పీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీఓ, డీఎస్పీ

దేవరకొండ : మండలంలోని పెంచికల్ పహాడ్ మోడల్ స్కూల్‌ను శుక్రవారం దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు సందర్శించారు. పాఠశాల సమీపంలోని కోళ్ల ఫారం నుంచి దుర్వాసన వస్తుండడంతో తాము ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు విద్యార్థులు గురువారం పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిపోయారు. దీంతో అధికారులు శుక్రవారం కోళ్ల ఫాంను పరిశీలించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. త్వరలోనే సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ, డీఎస్పీలకు వినతిపత్రం అందజేశారు. వారి వెంట తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీఓ నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి అభినందనలు

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన సలికంటి సందీప్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ పరీక్షలో ఎటమాలజీ, నెమటాలజీ విభాగంలో జాతీయ స్థాయిలో 33వ ర్యాంక్ సాధించాడు. సందీప్ 2015–16 విద్యాసంవత్సరంలో త్రిపురారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్నాడు. దీంతో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కందిమళ్ల దామోదర్ సందీప్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువుల సంతోషాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్, మెరుగు మహేష్, పరమేష్, సైదయ్య, క్రాంతి, మానస, అనంత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం

సీఈ సమ్మయ్యకు సన్మానం

మిర్యాలగూడ : దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సీఈ సమ్మయ్యను శుక్రవారం కార్మిక సంఘాల నాయకులు కలిసి శాలువాలతో, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లడతూ ఇటీవల ఇయిల్ సింక్రనైజేషన్ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో కట్కూరి రమేష్, తిప్పారపు రమేష్, నాదెళ్ల రవి, రవీందర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.



సీఈని శాలువాతో సన్మానిస్తున్న కార్మికులు

కమలా నెహ్రూ ఆస్పత్రి డీసీహెచ్‌ఓ తనిఖీ



రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఓ మాతృనాయక్

నాగార్జునసాగర్ : స్థానిక కమలానెహ్రూ ఆస్పత్రిని డీసీహెచ్‌ఓ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యం సరిగా అందుతుందా ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ భానుప్రకాశ్ ఉన్నారు.

చదువుతోపాటు ఆటల్లో రాణించాలి



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ గోపాల్‌రావు

త్రిపురారం : విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని నిడమనూరు ఎంఈఓ లావూరి బాలు, ఎస్ఐ గోపాల్ రావు అన్నారు. నిడమనూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే అండర్ -14, అండర్ 17 క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు.క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు ఉంటాయని, స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి లావూరి వెంకన్న, హెచ్‌ఎం గౌతమ్, వెంకట్రాం రెడ్డి, పీఈటీలు లచ్చయ్య, నాగామణి, గిరి, షరీఫ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా విజయ

డిండి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన కరుణాకర్ సస్పెండ్ కావడంతో అదే స్కూల్‌లో పీజీటీగా విధులు నిర్వరిస్తున్న విజయను నూతన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా నిమించినట్లు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా కొనసాగిన సమయంలో కరుణాకర్ అవకతవకలకు పాల్పడ్డాడని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలతో సంబంధితాధికారులు విచారణ చేపట్టారు. నివేదిక ఆధారంగా కరుణాకర్‌ను సస్పెండ్ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పెద్దవూర : మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన మాసిన కరుణాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.45వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితవెంకట్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, సైదిరెడ్డి, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

పెద్దఅడిశర్లపల్లి : గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించి శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య అన్నారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అజ్మాపురం పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. పీఏపల్లి మండలంలో ఏకేబీఆర్, పుట్టంగండి సిస్టర్న్, లింక్ కెనాల్ లలో గణేశ్ నిమజ్జనం నిషేధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని అజ్మాపురం పుష్కరఘట్ వద్ద, ఘనపురం సమీపంలోని బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ నర్సింహులు సిబ్బంది తదితరులు ఉన్నారు.